

45 డిగ్రీలు మించిన ఎండ

కర్నూలు(అగ్రికల్చర్), మే 1: ఎల్‌నినో ప్రభావంతో దక్షిణ నైరుతి వైపు నుంచి వీస్తున్న వడగాలుల వల్ల వారం నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, బుధవారం ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు మించి నమోదయ్యాయని వాతావరణ శాఖ అధికార వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ప్రజలు అత్యవసరమైతేనే ఇంటి నుంచి బయటకు రావాలని, వృద్ధులు, చిన్న పిల్లలు బయటకు రాకుండా ఉండడమే శ్రేయస్కరమని వాతావరణ శాఖ నిపుణులు తెలుపుతున్నారు. రానున్న నాలుగైదు రోజుల్లో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉంటాయని, వడగాల్పుల తీవ్రత కూడా పెరుగుతుందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

ఇదేనా చిత్తశుద్ధి...!

కర్నూలు, మే 1 (ఆంధ్రజ్యోతి):

ప్రతి పనిలో సీఎం జగన్ రాజకీయ లబ్ధి మాత్రమే చూస్తారనడానికి ఈ ఐదేళ్ల పాలనలో లెక్కలేనన్ని ఉదాహరణలు ఉన్నాయి. చిత్తశుద్ధి, ప్రజా సంక్షేమం లాంటివన్నీ ఒట్టి మాటలేనని, టీడీపీ వ్యతిరేకతకు, స్వలాభానికి ప్రజా ప్రయోజనాలను బలిపెట్టడంలో జగన్‌ను మించిన వాళ్లు లేరనే ఆరోపణలు ఉన్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా.. ఆ పనుల్లో అవినీతి జరిగిందని విచారణ పేరిట అటకెక్కించారు. హంద్రీనీవా కాలువ విస్తరణలో అదే జరిగింది. 3,850 క్యూసెక్కుల ప్రవాహానికి వీలుగా రూ.1,030 కోట్లతో చంద్రబాబు ప్రభుత్వం విస్తరణ పనులు చేపట్టి రూ.285.77 కోట్లు ఖర్చు చేసింది. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పనులను అవినీతి సాకుతో అడ్డుకున్నది.

హంద్రీనీవా ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ -1 మల్యాల లిఫ్ట్ (ఫైల్)



- రూ.1,030 కోట్లలో హంద్రీనీవా విస్తరణకు చంద్రబాబు శ్రీకారం
- అవినీతి ముసుగేసి అటకెక్కించిన జగన్
- సమాంతర కాలువ అంటూ మాయ
- రూ.6,182 కోట్లలతో విస్తరణ పేరిట మరో డ్రామా
- జగన్ నిర్లక్ష్యం.. రాయలసీమ ప్రాజెక్టులకు శాపం
- అన్నదాతల ఆశలకు జగన్ ప్రభుత్వం గండి

రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల్లో 6.05 లక్షల ఎకరాలకు సాగునీరు, 35 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం చేపట్టారు. శ్రీశైలం ఎగువన నందికొట్కూరు మండలం మాల్యాల లిఫ్టు ద్వారా 40 టీఎంసీలు కృష్ణా వరద జలాలు ఎత్తిపోసి కరువు పల్లెల కన్నీళ్లు తుడవాలి. మెట్ట చేలను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో ఫేజ్-1 కింద మాల్యాల నుంచి అనంతపురం జిల్లా జీడిపల్లి జలాశయం వరకు 216.30 కి.మీలు ప్రధాన కాలువ, 8 లిఫ్టులు నిర్మించారు. 12 పంపులు (ఒక్కో పంపు సామర్థ్యం 330 క్యూసెక్కులు) ద్వారా 3,850 క్యూసెక్కులు ఎత్తిపోయాల్సి ఉంటుంది.



రూ.285.77 కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబు




విస్తరణకు నోచుకోని హంద్రీనీవా ప్రధాన కాలువ

హంద్రీనీవా ద్వారా రెండు వేల క్యూసెక్కులకు మించి లిఫ్ట్ చేయలేని పరిస్థితి ఉంది. దీంతో 2014లో బాధ్యతలు చేపట్టిన సీఎం చంద్రబాబు 3,850 క్యూసెక్కులు ప్రవాహానికి వీలుగా కాల్వ విస్తరణ పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే డీపీఆర్ తయారీ తరువాత టెక్నికల్ అప్రూవల్ తీసుకుని కాల్వ విస్తరణకు రూ.1,030 కోట్ల నిధులు మంజూరు చేశారు. నాలుగు ప్యాకేజీలుగా విభజించి 2017-18లో పనులు మొదలు పెట్టారు. దాదాపు రూ.285.77 కోట్లు నిధులు ఖర్చు చేశారు. ఆ తరువాత 2019 మేలో వచ్చిన జగన్ ప్రభుత్వం విస్తరణ పనులు కొనసాగించి ఉంటే.. 3,850 క్యూసెక్కులు కృష్ణా జలాలు ఎత్తిపోసుకోవడానికి అవకాశం ఉండేది. అయితే ఆ పనుల్లో అవినీతి జరిగిందని విచారణ పేరుతో అటకెక్కించారు. ఇప్పటికే ఖర్చు చేసిన రూ.285.77 కోట్లు ప్రజా ధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. పత్తికొండ రిజర్వాయర్, కుడి, ఎడమ కాలువ అసంపూర్తి పనులకు నిధులు ఇవ్వకపోవడంతో పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 65 వేల ఎకరాలకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారింది.

గంపెడు మట్టి కూడా తీయలేదు

చంద్రబాబు ప్రభుత్వంలో చేపట్టిన హంద్రీనీవా పనులు అటకెక్కించిన జగన్ రైతుల దృష్టి మళ్లించేందుకు రాయలసీమ దుర్భిక్ష నివారణ మిషన్ (ఆర్‌డీఎంపీ)లో భాగంగా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంలో హంద్రీనీవాకు సమాంతర కాలువ నిర్మిస్తామని కోతలు కోశారు. అది కుదరని తేలిపోయింది. టీడీపీ ప్రభుత్వం చేపట్టిన విస్తరణ పనులు కొనసాగిస్తే చంద్రబాబుకు మంచి పేరు వస్తుంది. అది సీఎం జగన్‌కు ఏ మాత్రం ఇష్టం లేదు. దీంతో రెట్టింపు సామర్థ్యం 6,500 క్యూసెక్కులు ప్రవాహానికి వీలుగా.. అప్రోచ్ కెనాల్ 4.806 కిలో మీటర్లతో పాటు మాల్యాల నుంచి జీడిపల్లి జలాశయం వరకు 216.300 కిలోమీటర్లు ప్రధాన కాలువ, 8 పంపింగ్ స్టేషన్లలో అదనపు పంపులు ఏర్పాటు కోసం 2021 సెప్టెంబరు 15న రూ.6,182.19 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచారు. ప్యాకేజీ-1 పనులకు హైదరాబాదుకు చెందిన మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ కంపెనీ 0.112 శాతం లెస్‌కు, ప్యాకేజీ-2 పనులు హైదరాబాదుకు చెందిన డీఎస్‌ఆర్-వీపీఆర్ జాయింట్ వెంచర్ 0.107 శాతం లెస్‌కు దక్కించుకున్నాయి. 2021 డిసెంబరు 31న అగ్రిమెంట్ చేసుకున్నారు. 36 నెలల్లో పూర్తి చేయాలని ఒప్పందం కాగా.. రెండేళ్ల నాలుగు నెలలు (28 నెలలు) గడిచినా గంపెడు మట్టి కూడా తీయలేదు. రీసర్వే డ్రాయింగ్ అప్రూవల్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. నిధులు ఇవ్వలేకనే డ్రాయింగ్ పేరుతో జగన్ ప్రభుత్వం డ్రామా ఆడుతోందని రాయలసీమ సాగునీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు చేపట్టిన విస్తరణ పనులు అవినీతి ముద్ర వేసి రద్దు చేసిన జగన్.. తన ప్రభుత్వంలో టెండర్లు పూర్తి చేసి 28 నెలలు గడిచినా పనులు మొదలు పెట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. రాయలసీమ రైతు బిడ్డని అంటూ చెప్పుకుంటున్న జగన్‌కు సీమ సాగునీటి ప్రాజెక్టులపై ఇదేనా చిత్తశుద్ధి..? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

హంద్రీ నీవా పరిధిలో పత్తికొండ రిజర్వాయర్ కుడి కాలువ దుస్థితి



కురువలు చంద్రబాబును సీఎం చేయాలి

- ఎంపీగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా
- టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు

ఆదోని, మే 1: కురువలంతా ఏకతాటిపైకి వచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బీరప్పస్వామి దేవాలయ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన కురువ ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, అసెంబ్లీ అభ్యర్థి పార్థసారథితో కలిసి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. కురువలను రాజకీయంగా గుర్తించి పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. 40 ఏళ్లుగా జిల్లాలో కురువలకు ఏ రాజకీయ పార్టీ ఎంపీ సీటు కానీ, ఎమ్మెల్యే సీటు కానీ ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు కురువ కులానికి చెందిన తనకు ఎంపీ సీటు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో టీడీపీ ఎంపీపీగా పోటీ పడినప్పుడు కురువ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ మహిళా ఎంపీటీసీ కులంపై ప్రేమతో తనకు ఓటు వేశారని, కురువల్లో ఉన్న ఐక్యతను చూసి, రెండెన్నర సంవత్సరాలు పోరాడి ఎంపీ టిక్కెట్ తెచ్చుకున్నానన్నారు. తాను గెలిచాక కురువల ఎస్సీ సర్టిఫికెట్ల కోసం పార్లమెంట్‌లో పోరాడతానని హామీ ఇచ్చారు. ఇది కురువలకు చివరి అవకాశమని, ఈ ఎన్నికల్లో తాను ఓడిపోతే కురువలకు రాజకీయ సమాధి పడినట్లేనని నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవేంద్రప్ప, చాగి మల్లికార్జున రెడ్డి, బత్తిన కుబేర్‌నాథ్, గుడిసె కృష్ణమ్మ, జనసేన ఆదోని ఇన్‌చార్జి మల్లప్ప, బత్తిన లక్ష్మీనారాయణ, నాగరాజు గౌడ్, భూపాల్ చౌదరి, బుద్ధారెడ్డి, బసవరాజు, నాగప్ప, బంగారు సుధాకర్, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న బస్తిపాటి నాగరాజు

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

- ముగ్గురి అరెస్టు, వాహనం సీజ్
- పట్టుబడిన వారిలో వైసీపీ నాయకుడు వీరశ్రీకాంత్ రెడ్డి
- తప్పించుకున్న ఆరుగురి కోసం గాలింపు చర్యలు



సెబ్ అధికారులు పట్టుకున్న కర్ణాటక మద్యం

ఆలూరు, మే 1: ఆస్పరి మండలం యాటకల్లు సమీపంలో బుధవారం తెల్లవారు జామున సెబ్ అధికారులు, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సీఐ నరసనాయుడు దాడి చేసి కర్ణాటక నుంచి తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేఏ02ఎమ్‌హెచ్1994 నెంబర్ స్కార్పియో వాహనాన్ని స్వాధీనం చేసుకొని, అందులో కర్ణాటకకు చెందిన 60 బాక్సుల మద్యం ప్యాకెట్లను గుర్తించారు. వీటి విలువ రూ.3,62,880, వాహనం రూ.9 లక్షలు కలిపి మొత్తం రూ.12,62,880 ఉండవచ్చని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ కేసులో రామదుర్గం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కాంట్రాక్టర్ పోలికి వీరశ్రీకాంత్ రెడ్డితో పాటు డ్రైవర్ దుర్గప్రసాద్ రెడ్డి, జట్టికంటి నరసింహులు, రాయచూరు జిల్లా జలహాళ్‌కు చెందిన రాజశేఖర్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే రామదుర్గానికి చెందిన జట్టికంటి నరసింహులు, యాటకల్‌కు చెందిన బోయ రామాంజినేయులు తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 1: ఈ ఏడాది 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థులు ప్రతిభ పురస్కారాల కోసం ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం గౌరవాధ్యక్షుడు కిష్టన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఎంకే రంగస్వామి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థులు తమ మార్కుల జాబితాను ఈ నెల 10వ తేదీలోగా 9032741194, 9440756199 నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న, బి. వెంకటేశ్వర్లు, కత్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కులాల ప్రాతిపదికన

అన్ని వర్గాలకు న్యాయం

టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

కర్నూలు(అర్బన్), మే 1: కులాల ప్రాతిపదికన జిల్లాలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలో దింపి, అందరికీ న్యాయం చేసిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు బీజేపీ నుంచి సూర్యప్రకాష్, ఎంపీ సంజీవ్ కుమార్, టీడీపీ కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణ, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు హనుమంతరావు చౌదరిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో విడుదలతో జగన్, వైసీపీ నాయకులు భయంతో వణికిపోతున్నారన్నారు. మే 13 జరిగే పోలింగ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ, అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని స్పష్టం చేశారు. చంద్రబాబు రూపొందించిన మేనిఫెస్టో అన్ని వర్గాలను ఆకట్టుకుంటోందని తెలిపారు. బీసీ డిక్లరేషన్, బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, బీసీ ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ప్రాధాన్యత ఉందని అన్నారు.

పోలీసు స్టేషన్‌లో ఇంటి దొంగ

- కేసుల్లో రికవరీ చేసిన సొమ్మును చోరీ చేసిన హోంగార్డు
- ఎట్టకేలకు అరెస్టు



మనోజ్‌కుమార్

ఆదోని, మే 1: ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోమ్‌గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న కే మనోజ్ కుమార్ స్టేషన్ ప్రాపర్టీ రూమ్‌కు డూప్లికేట్ తాళాలు తయారు చేసుకుని వివిధ కేసుల్లో సీజ్ చేసిన రూ.5.63 లక్షలు దొంగతనం చేసినట్లు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా.. చాలా రోజులుగా జరుగుతున్న ఈ తతంగం వివరాలను డీఎస్పీ శివ నారాయణ స్వామి తెలిపారు. అతను దొంగలించిన మొత్తంలో మూడు లక్షల నగదును స్వాధీనం చూసుకున్నట్టు తెలిపారు. మనోజ్‌కుమార్ కొంత మంది ఎస్ఐలకు డ్రైవర్‌గా ఉంటూ పలు స్టేషన్‌లో విధులు నిర్వహించారు. అక్కడ కూడా ఏమైనా ఇలాంటి సంఘటనలు జరిగాయా అనే కోణంలో కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. హోంగార్డుపై ఐపీసీ 454, 380 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ, ట్రైనీ డీఎస్పీ ధీరజ్ తెలిపారు. హోంగార్డును కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించరాని చెప్పారు.

ఆంధ్రజ్యోతి
నంద్యాల జన కేతనం
గురువారం 2 మే 2024

ఎన్నికల సిత్రాలు


డోన్ మండలం రేకులకుంటలో తాగునీటి సమస్యను తెలుసుకుంటున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి


శిరివెళ్లలో మహిళల సమస్యలను తెలుసుకుంటున్న ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ


కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె, కోరుమానుపల్లె, అబ్దులాపురం గ్రామాల్లో బీసీ జనార్దన్ రెడ్డి ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు


గడివేములలో పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరితను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు


నంద్యాల మండలంలోని భీమవరం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ అభ్యర్థి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా


వెలుగోడు మండలం వేల్పనూరు, రేగడ గూడూరు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహిస్తున్న శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి


మిడుతూరు మండలంలోని దేవనూరు గ్రామంలో టీడీపీ శ్రేణులతో నందికొట్కూరు అభ్యర్థి గిత్తా జయసూర్య ప్రచారం


గడివేముల మండలంలో నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో కలసి ప్రచారంలో పాల్గొన్న గౌరు చరిత

అభ్యర్థి ఫొటో చూసి ఓటు వేయవచ్చు



శిరివెళ్ల, మే 1: ఎన్నికల నిర్వహణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు పలు సంస్కరణలు చేపడుతూ వస్తోంది. పారదర్శకమైన పోలింగ్‌కు అవసరమైన మార్పులు, చేర్పులు తీసుకు వస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న శాసన సభ ఎన్నికల్లో సైతం ప్రత్యేకతలు ఉండనున్నాయి. ఈవీఎంలో అభ్యర్థి పేరు, గుర్తుతో పాటు అభ్యర్థి ఫొటో సైతం చేర్చనున్నారు. దీంతో ఓటర్లు అభ్యర్థులను సులువుగా గుర్తించి తమ ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించనున్నారు. నోటా వద్ద మాత్రం ఎలాంటి ఫొటో ఉండదు. గత ఏడాది చెన్నైలోని ఆర్కే నియోజకవర్గంతో సహా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా ఈవీఎంలపై అభ్యర్థుల ఫొటోలు ఉపయోగించారు.

ఎన్నికల తాయిలాలు!

- ఓటర్లకు మంత్రి బుగ్గన ప్యాకేజీల ఎర
- అసంతృప్తిదారులను చల్లార్చేందుకు నానా తంటాలు
- కుల సంఘాలపైనా తాయిలాలతో వల
- ప్రతికూల పరిస్థితులతో బుగ్గన ఉక్కిరి బిక్కిరి



డోన్, మే 1:

అసలే ఆర్థిక మంత్రి ఇలాఖా.. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ నియోజకవర్గం ఐదేళ్ల పాటు పార్టీ కేడర్‌ను ఏమాత్రం పట్టించుకోని మంత్రి బుగ్గన.. ఎన్నికల వేళ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వైసీపీలో అసంతృప్తులతో రగిలిపోతుండటంతో.. ప్యాకేజీల తాయిలాలతో చల్లార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల సమయం కావడంతో డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన పెద్ద ఎత్తున ప్రలోభాలకు పాల్పడుతున్నట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోనే డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆర్థిక మంత్రి బుగ్గన పోటీ చేస్తున్న డోన్ అసెంబ్లీపై టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. టీడీపీ డోన్ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని పోటీలో నిలిపారు. దీంతో వైసీపీ అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎదురుగాలి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.



● డబ్బులతో వల

డోన్ నియోజకవర్గంలో అధికార వైసీపీ విచ్చలవిడిగా తాయిలాలను ఓటర్లకు ఆశగా చూపుతోంది. మంత్రి బుగ్గన తన అధికార బలాన్ని ఇష్టారాజ్యంగా ప్రయోగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ మంత్రి బుగ్గన ప్యాకేజీ(డబ్బు)లతో వల వేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఆర్థిక మంత్రిగా ఉన్న బుగ్గన ఐదేళ్ల పాటు ఎక్కువ సమయం ఢిల్లీ, అమరావతి పర్యటనలకే కేటాయించారు. నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను అసలు పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వంలో కీలక మంత్రిగా బుగ్గన ఉండటంతో పార్టీ కేడర్‌ను నోరు మెదపలేని పరిస్థితి ఉండేది. మంత్రి ఏం చెబితే.. అది పాటించి పార్టీ క్యాడర్ గప్‌చిప్‌గా ఉండాల్సి పరిస్థితులు కల్పించారు. ప్రస్తుత ఎన్నికల సమయం కావడంతో మంత్రి బుగ్గనపై సొంత పార్టీ నేతలే గుర్రుగా ఉంటున్నారు. ఇప్పటికే కొందరు అసంతృప్తి నేతలు టీడీపీలో చేరారు. వైసీపీలో ఉన్న అసంతృప్తులు చేజారకుండా మంత్రి బుగ్గన భారీ ఎత్తున ప్యాకేజీలతో ఎరవేస్తున్నట్లు విమర్శలున్నాయి. డోన్ నియోజకవర్గంలో వైసీపీ నాయకుల స్థాయిని బట్టి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ప్యాకేజీలను ముట్టచెబుతున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అదేవిధంగా డోన్ మున్సిపాలిటీల్లో వార్డుల్లో ఎన్నికల ప్రచారాల కోసం పెద్దఎత్తున ప్యాకేజీలతో డబ్బు వెదజల్లుతున్నట్లు రాజకీయ వర్గాల్లో వినికిడి. ఇలా ప్యాకేజీల రూపంలో రూ.కోట్ల డబ్బు వెదజల్లినట్లు నియోజకవర్గ రాజకీయాల్లో ఎక్కడ చూసినా చర్చ సాగుతోంది. వలంటీర్లకు విలువైన వాచ్‌లు పంపిణీ చేసినట్లు సమాచారం. అలాగే ప్యాపిలి మండలానికి చెందిన ఓ టీడీపీ నాయకుడిపై ఒత్తిడి తెచ్చి రూ.10 లక్షలకు పైనే ఎరగా చూపి లొంగదీసుకున్నట్లు తెలిసింది.



కుల సంఘాలపై వల

డోన్ నియోజకవర్గంలో అధికార వైసీపీ ప్రలోభాలతో ఓటర్లపై వల విసురుతోంది. ఎన్నికల్లో వ్యతిరేక పరిస్థితులు ఎదురవుతుండటంతో మంత్రి బుగ్గన కుల సంఘాలను తమ వైపు తిప్పుకునేందుకు ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు విమర్శలున్నాయి. ఇప్పటికే పలు కుల సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి వైసీపీకి అనుకూలంగా పని చేయాలని తాయిలాలతో ఎర వేస్తున్నట్లు ప్రజల్లో చర్చ సాగుతోంది.



● డోన్ మండలంలో తటస్థంగా ఉన్న ఓ టీడీపీ నేతకు రూ.10 లక్షల బిల్లులు చేస్తామని నేరుగా అధికార పార్టీ ప్రలోభపెట్టినా తిరస్కరించి టీడీపీకే మద్దతు తెలిపారన్న చర్చ సాగుతోంది. ఇలా పలువురు టీడీపీ నాయకులకు అధికార పార్టీ నుంచి ఏదో రూపంలో ప్రలోభాలకు గురి చేస్తున్నా ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఉంది. ఇలా నియోజకవర్గంలో మంత్రి బుగ్గన ఎద్ద ఎత్తున ప్రలోభాలకు పాల్పడుతున్నా.. సంబంధిత అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

మండలి చైర్మన్లుగా ఆ ముగ్గురు

- ఉమ్మడి జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం
- నంద్యాలకు రెండు సార్లు వరించిన చైర్మన్ పదవి
- నాలుగు దశాబ్దాల క్రితం మండలి చైర్మన్‌గా నివర్తి వెంకటసుబ్బయ్య
- 2007 నుంచి 2017 వరకు మండలి చైర్మన్‌గా డాక్టర్ ఎ. చక్రపాణి
- 2017 నుంచి 2018 వరకు ఏడాదిపాటు ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల టౌన్, మే 1 : శాసన మండలికి చైర్మన్లుగా ముగ్గురు రాజకీయ ఉద్దండులు ఎన్నికై నంద్యాల, కర్నూలు ప్రాంతాల ప్రాముఖ్యతను చాటారు. నంద్యాలకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు నివర్తి వెంకటసుబ్బయ్యకు, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉండేవి. అప్పట్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరిని నియమిస్తే బాగుంటుందన్న సలహాను ఇందిరాగాంధీ నంద్యాలకు ఫోన్ చేసి నివర్తి వెంకటసుబ్బయ్యను అడగటం, జలగం వెంగళరావు పేరును నివర్తి వెంకటసుబ్బయ్య సూచించడంతోనే జలగంను ముఖ్యమంత్రిగా ఇందిరాగాంధీ ప్రకటించినట్లు ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో జలగం వెంగళరావు నంద్యాల నేత నివర్తి వెంకటసుబ్బయ్యకు శాసన మండలి చైర్మన్‌గా అవకాశం కల్పించారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. 1974 జులై 2వ తేదీ నుంచి 1978 మార్చి 28వ తేదీ వరకు నివర్తి వెంకటసుబ్బయ్య శాసన మండలి చైర్మన్‌గా వ్యవహరించారు. చనిపోయే వరకు(1978 మార్చి 28) చైర్మన్ హోదాలోనే నివర్తి వెంకటసుబ్బయ్య తుది శ్వాస విడిచాడు.

2007 నుంచి 2017 వరకు మండలి చైర్మన్‌గా డాక్టర్ ఎ. చక్రపాణి:

2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పటికే జిల్లాకు చెందిన, ఓర్వకల్లు మండలం ఉసేనాపురం బీసీ వర్గానికి చెందిన డాక్టర్ ఎ. చక్రపాణి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీతో పాటు ఏఐసీసీలోని ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వస్తున్నారు. మొదట్లో 1976 నుంచి 1985 వరకు శాసన మండలి సభ్యుడిగా చక్రపాణి పని చేశారు. న్యాయ విద్యలో పీహెచ్‌డీ చేసిన వ్యక్తిగా, ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి డిప్యూటీ చైర్మన్‌గా, చీఫ్ విప్‌గా, ప్రివిలైజేస్ కమిటీ చైర్మన్‌గా, కమిటీ ఆన్ అస్యూరెన్స్, కమిటీ ఆన్ ఫెడేషన్స్, ఇతర హౌస్ కమిటీల్లో చక్రపాణికి విశేష అనుభవం ఉండేది. ఈ నేపథ్యంలో 2007లో ఏపీ శాసన మండలిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించింది. డాక్టర్ చక్రపాణికి కాంగ్రెస్ పార్టీ మండలి సభ్యుడిగా నామినేట్ చేస్తూనే చైర్మన్‌గా కూడా అవకాశం కల్పించారు. 2007 ఏప్రిల్ 3 నుంచి 2011 మార్చి 29 వరకు మొదటి దఫా, 2011 జూన్ 4వ తేదీ నుంచి 2017 మే 27వ తేదీ వరకు సుదీర్ఘకాలం శాసన మండలి చైర్మన్‌గా డాక్టర్ ఎ చక్రపాణి పని చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.


నివర్తి వెంకటసుబ్బయ్య


డాక్టర్ ఎ.చక్రపాణి యాదవ్


ఎన్ఎండీ ఫరూక్

2017 నుంచి 2018 వరకు ఏడాదిపాటు ఎన్ఎండీ ఫరూక్ చైర్మన్‌గా:

నంద్యాలకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఎన్ఎండీ ఫరూక్ ముచ్చటగా మూడోసారి శాసన మండలికి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1983 టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ మారని వ్యక్తిగా ఫరూక్‌కు గుర్తింపు ఉంది. 1985, 1994, 1999లో నంద్యాల ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1989, 2004లో నంద్యాల అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. 2009, 2014లో లోక్‌సభకు పోటీ చేసి ఫరూక్ ఓడిపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయాక ఏర్పడిన నవ్యాంధ్రలో 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. నంద్యాల ఎమ్మెల్యేగా వైసీపీ తరుపు నుంచి ఎన్నికైన భూమా నాగిరెడ్డి 2016లో టీడీపీలో చేరడం, ఆ తరువాత గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. 2017లో జరిగిన నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు బాధ్యతలు ఎన్ఎండీ ఫరూక్‌కు అప్పగించారు. భూమా బ్రహ్మానందరెడ్డి గెలిచిన అనంతరం టీడీపీ ప్రభుత్వం ఎన్ఎండీ ఫరూక్‌కు గవర్నర్ కోటాలో శాసన మండలి సభ్యుడిగా నామినేట్ చేసింది. మైనార్టీ వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు కావడంతో ఫరూక్‌ను శాసన మండలి చైర్మన్‌గా ప్రకటించింది. 2017 నవంబరు 15 నుంచి 2018 నవంబరు 10 వరకు శాసన మండలి చైర్మన్‌గా ఎన్ఎండీ ఫరూక్ ప్రాతినిధ్యం వహించారు. దీంతో శాసన మండలికి ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు రాజకీయ ఉద్దండులు చైర్మన్లుగా వ్యవహరించారు.



ఎమ్మెల్యేగా ఒక్క మహిళ కూడా ఎన్నిక కాలేదు

బనగానపల్లె, మే 1: పూర్వపు కోవెలకుంట్ల నియోజకవర్గంలోను, డీలిమిటేషన్ తర్వాత ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పడ్డ బనగానపల్లె నియోజకవర్గంలో ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా ఎన్నిక కాలేదు. బనగానపల్లె నియోజవర్గంలో ప్రతి ఎన్నికలోను మహిళా ఓటర్లే అధికం. కాని ఏనాడు బనగానపల్లె నియోజవర్గంలో మహిళలు ఎమ్మెల్యే కాలేదు. ప్రధాన రాజకీయ పార్టీలు మహిళలకు ఎమ్మెల్యే సీటు ఇవ్వలేదు. కోవెలకుంట్ల నియోజకవర్గం ఉన్నప్పుడు మొత్తం ఒక ఉప ఎన్నికతో సహా 13 సార్లు ఎన్నికలు జరిగాయి. 1999లో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ప్రత్యేకంగా బనగానపల్లె మండలం ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పడింది. ఇప్పటికీ బనగానపల్లె నియోజకవర్గంలో డీలిమిటేషన్ తర్వాత నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. బనగానపల్లె నియోజవర్గంలో మొత్తం ఓటర్లు ప్రస్తుతం 2,38,900 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 1,17,344 మంది, స్త్రీ ఓటర్లు 1,21, 531 మంది ఉన్నారు. అలాగే ట్రాన్స్ జెండర్లు 25 మంది ఉన్నారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మహిళల ఓట్లే అధికం

రుద్రవరం, మే 1: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. రుద్రవరంలో పురుషులు 18755, మహిళలు 18899, ఇద్దరు ట్రాన్స్‌జెండర్, 144 మంది మహిళలు అధికంగా ఉన్నారు ఆళ్లగడ్డలో పురుషులు 31085, మహిళలు 3269, ట్రాన్స్‌జెండర్లు నలుగురు, అధికంగా మహిళలు 1524 మంది ఉన్నారు. శిరివెళ్లలో పురుషులు 25527, మహిళలు 23843, థర్డ్ జెండర్ ఇద్దరు, 276 మంది మహిళలు అధికంగా, చాగలమర్రి పురుషులు 20180, మహిళలు 20584, థర్డ్‌జెండర్ ఒకరు, మహిళలు అధికంగా 404, దొర్నిపాడు పురుషులు 10084, మహిళలు 10202, థర్డ్‌జెండర్ ఒకరు, మహిళలు అధికంగా 118, ఉయ్యాలవాడ పురుషులు 11284, మహిళలు 11572, థర్డ్‌జెండర్ ఇద్దరు, మహిళలు అధికంగా 288 మంది ఉన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీలో 144లో 295 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 2,32,676 మంది ఉన్నారు. వీరిలో పురుషులు1,14,955 మంది, మహిళలు 1,17,709 మంది, థర్డ్ జెండర్ 12 మంది ఉన్నారు.

ఓటరు మాట

అన్న క్యాంటీన్లు తెరవాలి



పేద వారికి ఆకలి తీర్చే రూ.5 భోజన పథకాన్ని చట్టబద్ధం చేసి అమలు చేయాలి. అన్న క్యాంటిన్‌లను మళ్లీ తెరవాలి. శాంతి భద్రతలను పటిష్టం చేయాలి. రాష్ట్ర ప్రగతిని కాంక్షించి ప్రజలంతా మంచి నాయకుడిని ఎన్నుకోవాలి.

-ఆవుల ప్రతాప్, చాగలమర్రి

అభివృద్ధికే నా ఓటు



రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే వారికే ఓటు వేస్తా. ప్రస్తుతం ఐటీ అంటే హైదరబాదు, బెంగుళూరుకు గుర్తుకు వస్తాయి. ఆ విధంగా రాష్ట్రంలోను ఐటీని అభివృద్ధి చేయాలి. ఓటు భవిష్యత్తుకు ఉపయోగపడేలా చూసుకొని సమర్థవంతమైన పాలకులకు ఓటు వేస్తా.

- సాయి సుదర్శన్, డిగ్రీ, చాగలమర్రి

ఉపాధికి భరోసా అవసరం



యువతకు ఉపాధి అవకాశాలు, మంచి కేరీర్ అందించే ఐటీ రంగం అభివృద్ధి చెందాలి. నైపుణ్యం ఉన్న యువకులు ఐటీ రంగంలో పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఇది రాష్ట్రంలో సంపద సృష్టికి దోహద పడుతుంది. ఈ దిశగా ఆలోచించే ప్రభుత్వం కొలువుదీరాలి. అలాంటి నేతలకు ఓటు వేయాలి.

- తేజ, చాగలమర్రి

ప్రలోభపెడతారు.. జాగ్రత్త



ఓటర్లను ప్రలోభ పెట్టి గెలవాలనుకునే వారికి బుద్ధి చెప్పాలి. ఇలాంటి వారు గెలిస్తే సంపదపైనే దృష్టి పెడతారు. ఓటరు బాధ్యతగా వ్యవహరిస్తే రాష్ట్ర భవిష్యత్తును మార్చే ప్రభుత్వం సాధ్యం. అభివృద్ధి, ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యతనిచ్చే నేతలను ఎన్నుకుంటే రాష్ట్రానికి, దేశానికి మేలు జరుగుతుంది. ఈ దిశగా ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలి.

- చైతన్య, చాగలమర్రి



మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

పెద్దాయన పంచ్

గులకరాయి సీఎం

వెల్దుర్తి: చిన్న గులకరాయి దాడికి బ్యాండేజ్ వేయించుకున్న సీఎం జగన్ డ్రామాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. పోయిన ఎన్నికల్లో కోడికత్తి డ్రామా.. ఇప్పుడు గులకరాయి డ్రామా.. సీఎం ప్రతిసారి ఇలా నవ్వులపాలవుతున్నాడు. వైసీపీ నాయకులు దొడ్డిదారిన వలంటీర్లతో రాజీనామా చేయించి వారిని కార్యకర్తలుగా వాడుకుంటున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా గెలిచేది టీడీపీనే.

- మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

కూల్.. కూల్‌గా..

కోసిగి మే 1: మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తనతో పాటు తమ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎండ వేడిమికి ఇబ్బందులు పడకుండా గ్రామంలోని పెద్ద చెట్ల కింద ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని సజ్జలగుడ్డం, దేవరబెట్ట, జంపాపురం గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో చెట్ల నీడన ఎన్నికల ప్రచార రథంపై నుంచి నిర్వహించాడు.



ఆయన కోసం ఇలా...



రోడ్డుకు అడ్డుగా ఉంచి ట్రాక్టర్

కర్నూలు(రూరల్) మే 1: 'మన గ్రామానికి ఆదిమూలపు సతీషన్న ప్రచారానికి వస్తున్నారు.. ఇసుక ట్రాక్టర్లు నదిలోకి నో ఎంట్రీ...!' అంటూ వైసీపీ నాయకులు హుకుం జారీ చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మునగాలపాడు గ్రామానికి కోడమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. ఆదిమూలపు సతీష్ బుధవారం ఎన్నికల ప్రచారానికి వచ్చారు. ఆయన ప్రచారంలో జనం కనిపించకపోతే తమ పలుకుబడి ఎక్కడ పడిపోతుందోనని స్థానిక వైసీపీ నాయకులు అనుకున్నారేమో తెలియదు గానీ, వెంటనే జనం కోసం ఒక హుకుం జారీ చేశారు. గ్రామంలో ఉన్న ఇసుక ట్రాక్టర్‌లకు సంబంధించిన డ్రైవర్లు, కార్మికులను పనికి వెళ్లవద్దంటు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం వైసీపీ అభ్యర్థి సతీష్ ప్రచారం ఉండటంతో నదిలోకి ఏ ఒక్క ట్రాక్టర్‌ను వెళ్లనివ్వకుండా ఏకంగా తుంగభద్ర నదికి వెళ్లే దారికి అడ్డంగా ట్రాక్టర్ ట్రాలీ పెట్టేశారు. దీంతో ఇసుక పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్న లేబర్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

ఈసారి నిర్ణేతలు వారే..

పిల్లల ఆలోచన ప్రకారమే ఓటు వేద్దామనుకుంటున్న పెద్దలు



ఆదోని, మే 1: ఓట్ల పండగకు ఇక 11 రోజులే ఉంది. ప్రధాన పార్టీల ప్రచార హోరు పతాక స్థాయికి చేరింది. రాజకీయ పక్షాలన్నీ తమకే ఎందుకు ఓటేయాలో ఓటర్లకు విడమరిచి చెబుతున్నాయి. వారిని తమ వైపునకు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. అయితే ఓటు ఎవరికి వేయాలనే విషయంలో కుటుంబంలోని పెద్దలు ఒక పార్టీ వైపు మొగ్గు చూపుతుంటే. అదే కుటుంబంలోని యువత మరో పార్టీ వైపు మొగ్గు చూపుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పింఛన్‌దారుల్లో చాలా మంది ప్రస్తుతం తమకు లభిస్తున్న దాంతో సంతోషంగా ఉన్నామని, ఇప్పుడు కొత్తగా మరో పార్టీకి ఎందుకు ఓటేయాలనే భావన వ్యక్తం చేస్తున్నారు. ప్రయోగాలు చేస్తే ఉన్నది పోతుందేమోనన్న ఆందోళన కొంతమందిలో కనిపిస్తోంది. పిల్లల ఆలోచన మాత్రం అందుకు భిన్నంగా ఉంటోంది. ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యమే ఇందుకు కారణం. వైసీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడదల చేస్తామని ఊసే ఎత్తకపోవడం వంటి అంశాలు యువతపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. ఈ అంశాలపై వారిలో ఉన్న ఆగ్రహాన్ని చల్లార్చడంలో అధికార పార్టీ సరిగ్గా వ్యవహరించలేకపోయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ అసంతృప్తి ప్రభావం వారి ఇంటిలోని పెద్దలపైనా పడే అవకాశం బలంగా ఉండనుందని తెలుస్తోంది.



ఆదోనిలో అభివృద్ధి ఏదీ?

- సమస్యలు పట్టని పాలకులు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో దౌర్జన్యాలు.. దందాలే..!

ఆదోని, మే 1: ఆంధ్ర ముంబాయిగా పిల్చుకునే ఆదోని పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో వెనుకబడిపోయింది. వాణిజ్య కేంద్రంగా రాణించాల్సిన ఆదోని మూఢాచారాల నిలయంగా మిగిలిపోయింది. ఆదోని నియోజకవర్గం 1952లో ఆవిర్భవించింది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ ఐదేళ్లలో ఆదోని నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఆదోని పట్టణంలో మునిసిపల్ నిధులతో అక్కడక్కడా సీసీ రహదారులు వేశారే తప్ప, ప్రభుత్వ నిధులతో మాత్రం అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుత ఎమ్మెల్యే కూడా అభివృద్ధి గురించి మాట్లాడకుండా జగన్ సీఎం అయ్యాక బటన్ నొక్కి నగదు రూపంలో అందిస్తున్నారంటూ ప్రచారం చేసుకుంటున్నారు.



ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారి

కన్ను పడితే కబ్జాజనే..

ఆదోని పట్టణంలో విలువ చేసే ఆస్తులపై ఆయన కన్నుపడితే కబ్జాకు గురవ్వాల్సిందేనన్న అపవాదు బలంగా ఉంది. ఎవరైనా ఆయనను విమర్శిస్తే మాత్రం ఆయన దండుపాల్యం బ్యాచ్ అక్కడ వాలిపోతుంది. వారిపై దాడులు చేయడం, బెదిరించడం, లేదా రెడ్డి ఇంటికి పిలుస్తున్నాడని రప్పించుకొని ఆయన ఎదుటనే కొట్టడం చేస్తారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. గ్రామాల్లో అయితే ఒక్క అభివృద్ధి పని కూడా చేయకపోవడం, మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తున్నా, దాన్ని దాటుకుంటూ వెళ్లి ఓట్లు అడుగుతున్నారే తప్ప, అభివృద్ధి చేస్తానని మాత్రం హామీ ఇవ్వడం లేదు.

ప్రభావితం చేసే అంశాలు..

- ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైన దృష్టి సారించలేదు. ఇటీవల టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు మండగిరి పంచాయతీతో పాటు దిబ్బనకల్లు, సాదాపురం, గోనబావి, హువ్వనూరు, విరుపాపురం గ్రామాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి రూ.12కోట్లతో నాగనాథనహల్లి గ్రామం దగ్గర ప్రత్యేక సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్ ఏర్పాటు చేసి నిర్మించేందుకు మంజూరు చేయించారు. పనులు సైతం తుదిస్థాయికి చేరాయి. ఎల్లెల్సీ నుంచి నీటిని పంపింగ్ చేసి సరఫరా చేస్తున్నారు.
- టీడీపీ హయాంలో టిడ్కో ఇళ్లు పూర్తయినా, లబ్ధిదారులకు మాత్రం ఇళ్లను ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసింది. అదికాకుండా జగనన్న కాలనీ అంటూ ఒక సెంటు స్థలంలో ఇళ్లు కట్టిస్తామని పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో నిర్మాణం చేపట్టారు. అక్కడికి వెళ్లేందుకు విముఖత చూపుతున్నారు. పట్టణానికి దగ్గరలో ఉన్న టిడ్కో ఇళ్లే ఇవ్వలేని ఎమ్మెల్యే, వారికి కావాలసిన వ్యక్తుల పేర్లు రాసుకొని, వారికి మాత్రమే ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- ఆదోనిలోని ఆస్పరి నుంచి ఆలూరు రోడ్డు వరకు బైపాస్ పనులు ఇంతవరకు ప్రారంభించనేలేదు. డీఎస్పీ బంగ్లా సమీపంలో రైల్వే ట్రాక్‌పైన వంతెన నిర్మాణం చేయాలనే ప్రతిపాదన సైతం ఉంది. వంతెన లేకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.
- ముఖ్యంగా ఆదోని రహదారులు ఏళ్ల క్రితం అప్పటి జనాభాను బట్టి నిర్మించారు. రోజు రోజుకూ జనాభా పెరుగుదలతోపాటు ఇతర గ్రామాల నుంచి మేజర్ డివిజన్ కేంద్రం కావడం, ప్రధాన మార్కెట్ యార్డు ఉండడంతో రైతన్నలు తమ పంట దిగుబడులను విక్రయాలకు వస్తారు. అయితే రహదారులు విస్తరణ జరగకపోవడంతో ట్రాఫిక్‌కు నిరంతరం అంతరాయం ఏర్పడడం, పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులపై ఈసడించుకుంటున్నారు.



పురపాలకలో పారిశుధ్యం అస్తవ్యస్తం

- పత్తి మిల్లులు ఉండే ఆదోనిలో యువతకు అవసరమైన ఉపాధి చూపే పరిశ్రమలు లేకుండా పోయాయి. రాయలసీమ మిల్లు, కొథారి మిల్లు, ఎన్‌టీసీ మిల్లు మూతపడడం వల్ల వీధిన పడిన కార్మికులకు ఇప్పటి వరకు ఉపాధి లేక ఎంతో మంది ప్రాణాలు సైతం పోయాయి. దీనికి ప్రత్యామ్నాయం నేతలు చూపడం లేదనే భావన కార్మికుల్లో ఉంది.
- ఆదోని మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాల కంటే దళారుల ప్రయోజనాలకే నేతలు కొమ్ముకాయడంపై రైతుల్లో పూర్తిగా వ్యతిరేకత ఉంది. మార్కెట్‌లో దొంగతనాలు, కాటాలో మోసాలు, దళారుల బెడదపై ఇక్కడి నాయకులు దృష్టి పెట్టకపోవడం దారుణమని వారంటున్నారు.

సాయిప్రసాద్‌రెడ్డి 2004లో కాంగ్రెస్ నుంచి ఒకసారి ఎమ్మెల్యేగాను, 2014, 2019 వైసీపీ నుంచి రెండు దఫాలుగా గెలుపొందారు. 2009లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. ఈయన కార్యకర్తల పట్ల దురుసుగా ప్రవర్తిస్తారనే అపవాదు ఉంది. తన ఇంటికి ఎవరు వచ్చినా నిల

వైసీపీ పాచిక పారేనా..!

బడి ఉండాలి తప్ప ఆయన ఎదురుగా కూర్చోనివ్వరనే విమర్శలు కూడా ఉన్నాయి. కనీస వెసులుబాటు లేదని, కూర్చుంటే ఏమంటాడోనన్న భయంతో సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు అలాగే నిలబడి ఉండాల్సిన పరిస్థితి.

అభ్యర్థులకు కొత్త కష్టం

ప్రత్యర్థులు చేరిన పార్టీలో ఉండలేమని వెళ్లిపోతున్న నాయకులు

తలపట్టుకుంటున్న అభ్యర్థులు

గోనెగండ్ల, మే 1: రాజకీయ పార్టీ అభ్యర్థులు తమ పార్టీలోని వర్గపోరుతో సతమతమవుతున్నారు. ఎంత బుజ్జగించినా ససేమిరా అంటూ మరో పార్టీలో చేరుతున్నారు. దీంతో అభ్యర్థులు తలపట్టుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో ఇలాంటి రాజకీయాలు నేతలకు తలనొప్పిగా మారాయి. గ్రామాల్లో ప్రతి పార్టీలో రెండు మూడు వర్గాలు ఉన్నాయి. అయితే ఆ వర్గాలను నేతలు సముదాయించుకొని కాలం వెల్లదీస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో ఒక వర్గానికి గ్రామ పెత్తనం ఇచ్చి మరో వర్గానికి ఇవ్వకపోతే పోరు తీవ్రమవుతోంది. ఇదిఇలా ఉంటే కొత్తగా పార్టీలో చేరిన వ్యక్తులు పెత్తనం చెలాయిస్తే మాత్రం పాత వర్గం వారు సహించలేక రాత్రికి రాత్రే పార్టీలు మారిపోతున్నారు. అదనంగా కొంత బలం చేకురిందనే లోపే ఉన్న సొంత బలం కాస్తా చేజారి పోతోంది. దీంతో అభ్యర్థులకు ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు. ఎంత బుజ్జగించే ప్రయాత్నలు చేసినా ససేమిరా అంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఎమ్మిగనూరులో నియోజకవర్గంలో జరిగాయి. ఎవరు ఎప్పుడు ఏపార్టీకి మారుతాడు అన్నది నేతలకు అంతుచిక్కక తలపట్టుకుంటున్నారు.

పార్టీలో చేర్పించడం వ్యాపారంగా చేసుకున్నారు:

పలు పార్టీలో కొంతమంది ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు తమకు తెలిసిన, పరిచయం ఉన్న వారిని ఆయా పార్టీలో చేర్పించడాన్ని వ్యాపారంగా



మలుచుకుంటున్నారు. ఫలానా వ్యక్తులు వందమంది పార్టీలో చేరుతారు వారికి లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు ఖర్చులకు ఇవ్వాలంటూ అభ్యర్థి దగ్గర బేరాలు పెడుతున్నారు. అందులో సంగం ఖర్చు చేసి మిగిలిన సగం డబ్బును ఈ ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు తమ జేబులో వేసుకుంటున్నారు. కొంతమంది నాయకులకు ఇదో వ్యాపారంగా మారిపోయింది. కండువాలు దీంతో అభ్యర్థులు జరిగే తతంగమంతా తెలిసినప్పటికీ ఏమి అనలేని పరిస్థితి.

గ్రూపులతో విభేదాలు:

గ్రామాల్లో గ్రూపు తగాదాలతో విభేదాలు బయటపడుతున్నాయి. పోలింగ్ రోజు దగ్గర పడుతుండటంతో గ్రామాల్లో ప్రచారం హోరు సాగుతోంది. అయితే ఒకే పార్టీలో నాలుగైదు గ్రూపులుగా ఏర్పడి గ్రామంలో ఎవరికి వారే ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో అభ్యర్థులకు తల నొప్పి మొదలైంది. తాలూకా నేతలు వచ్చినప్పుడు మాత్రమే అందరూ కలుస్తారు. వారు అటు వెళ్లగానే ఎవరికి వారే గ్రామాల్లో తిరుగుతారు. వర్గ విభేదాల కారణంగా మొదటికే మోసం వస్తుందేమోనని ఆయా పార్టీల నాయకులు ఆందోళన చెందుతున్నారు.

పొరుగు మద్యం కట్టడికి ప్రత్యేక దళాలు

- దుకాణాలు, బార్ల అమ్మకాలపై సీసీ కెమెరాల నిఘా
- 13 రవాణ వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు
- సెబ్, పోలీసుల సమన్వయంతో తనిఖీలు
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు

కర్నూలు (అర్బన్), మే 1: పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే మద్యం రావాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంటెంట్ ఎం సుధీర్ బాబు తెలిపారు. బుదవారం నగరంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా పరిధిలోని అన్ని ఏపీబీసీఎల్ రిటైల్ మద్యం దుకాణాల బార్లు, టూరిజం బార్లు, అన్ని ఇతర లైసెన్స్‌ల మద్యం అమ్మకాలపై నిఘా పెట్టామని అన్నారు. వాటి కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షించడంతోపాటు మద్యం హోల్‌సేల్ డిపో కార్యకలాపాలు పర్యవేక్షణ నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం రావాణా చేసే 13 వాహనాలకు కూడా జీపీఎస్ సిస్టం అమర్చామని, వాటి కదలికలను నిరంతరం పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేకించి మద్యం షాపుల పర్యవేక్షణ అధికారులు ఈ నెలలో 805 సార్లు, 243 పర్యాయాలు బార్లను తనిఖీ చేశామని చెప్పారు. ఎన్నికల సమయంలో మద్యం నిల్వలకు సంబంధించిన సమాచారం. ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ తదితర అక్రమాల గురించి ఫిర్యాదు చేసేందుకు జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎం సుధీర్ బాబు



ఆదోనిలో కురువల ఆత్మీయ సమావేశానికి వస్తున్న టీడీపీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు



ఎమ్మిగనూరు మండలంలోని నాగలదిన్నె గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి



కోసిగి మండలం సజ్జలగుడ్డం గ్రామంలో ప్రచార రథంపై మాట్లాడుతున్న మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి



దేవనకొండ మండలంలోని నల్లచెలిమల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్



కోడుమూరు పట్టణంలో ని ఇంటింటి ప్రచారంలో సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి



కర్నూలు నగరంలోని 12వ వార్డులోని రాధాకృష్ణ థియేటర్ సమీపంలోని డబరా ప్రాంతంలో ఓ వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న టీజీ భరత్



వెల్దుర్తి మండలంలో బుధవారం కొసనపల్లె గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న పత్తికొండ టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు, పక్కనే ఎంపీ అభ్యర్థి నాగరాజు

వైసీపీ ఫ్యాన్ రెక్కలు ఊడటం ఖాయం

టీడీపీ కర్నూలు అభ్యర్థి టీజీ భరత్


వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో టీజీ భరత్


టీజీ భరోసా యాత్రలో టీజీ భరత్


12వ వార్డులో తొలగించని చెత్తా చెదారాన్ని పరిశీలిస్తున్న టీజీ భరత్

కర్నూలు(అర్బన్), మే 1: ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ రెక్కలు ఊడటం ఖాయమని టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. బుధవారం నగరంలోని ఆయన కార్యాయంలో 5వ వార్డు చిత్తారి వీధికి చెందిన చంద్రశేఖర్, రాము, మహబూబ్, జోహరాపురం మాబుసుభాని, కాలనీకి అల్లాబకాష్, లతీఫ్, వలీ, మాలగేరికి చెందిన మాధవస్వామి, పాండు, ఏసు, 6వ వార్డుకు కమెలా ప్రాంతానికి చెందిన వైసీపీ నుంచి మహిళలు టీడీపీలో చేరారు. టీజీ భరత్ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి ఖాయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోహన్, వెంకటేశ్వర్లు గౌడ్, మోహబూబ్ బాషా, లలితమ్మ, విజయలక్ష్మి, రాజేష్, తేజా పాల్గొన్నారు.

● తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే వ్యాపారాలు పెరుగుతాయని టీజీ భరత్ అన్నారు. నగరంలోని 12వ వార్డులోని రాధాకృష్ణ థియేటర్, డబరా ప్రాంతంలో ఆయన టీజీభరత్ భరోసా యాత్రలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని, గౌండ, సెంట్రింగ్, పనులు చేసుకునే వారందరికీ పనులు పెరుగుతాయన్నారు. ఒక్క రూపాయి కట్టకుండానే ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా కల్పించే పథకాన్ని తమ ప్రభుత్వం వచ్చాక అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నగర ఆధ్యక్షులు నాగరాజు యాదవ్, దళిత జేఏసీ ఛైర్మన్ బొల్లెద్దుల రామక్రిష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జి ఈశ్వర్ పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి: గౌరు

కల్లూరు, మే 1: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి కోరారు. బుధవారం తన స్వగృహంలో కల్లూరు అర్బన్ 34,35,3 వార్డులకు చెందిన 150 మంది యువత గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారిలో సుధీర్, కార్తీక్, ఫరూక్, శివ, ఇంద్ర, తరుణ్, రాము, అమర్, సురేంద్ర ఉన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్కీ టూ గోపి, పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు.

● చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా బుధవారం వీకర్‌సెక్షన్ కాలనీలోని తన కార్యాల యంలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా కె.పార్వతమ్మ మాట్లాడుతూ టీడీపీ కూటమి మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజలను ఆకట్టుకునేలా ఉందన్నారు. కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జి క్రిష్ణవేణి, రాధిక, జ్యోతి, మద్దమ్మ, పుణ్యవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

ఓర్వకల్లు: వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నన్నూరు గ్రామంలో దాదాపు వంద వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో ముస్లింల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారనీ, అందువల్లనే వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నామని ముస్లింలు తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో నన్నూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయ కులు షేర్‌ఖాన్, కరీంఖాన్, సర్దార్ ఖాన్, ఇమ్రాన్‌ఖాన్, అర్షద్ ఖాన్, ఇర్ఫాన్ ఉన్నారు. అనంతరం సీనియర్ నాయకులు సర్దార్ బేగ్, ఆలీబేగ్ ఇంటికి గౌరు వెంకటరెడ్డి వెళ్లి టీడీపీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టీడీపీ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బుజ్జన్న, విజయుడు, ఖాజామియా, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ యువకులు


ఓర్వకల్లు: గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

హాకీ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

కర్నూలు(స్పోర్ట్స్), మే 1: హాకీ కర్నూలు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ హైస్కూల్‌లో బుధవారం నుంచి 30 తేదీ వరకు వేసవి హాకీ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు హాకీ కర్నూలు కార్యదర్శి దాసరి సుధీర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ వీరేష్, కోచ్ భరత్, ఈఎస్‌టీ సెక్రటరీ జయాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

7న జిల్లా యూత్ బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

కర్నూలు(స్పోర్ట్స్), మే 1: స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్‌డోర్ స్టేడియంలోని బాస్కెట్‌బాల్ మైదానంలో ఈనెల 7న జిల్లా యూత్ బాస్కెట్ బాల్ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి భానుప్రసాద్ సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ బుధవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకా రులు మే 21 నుంచి 24 వరకు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

కురువ వివాహ పరిచయ వేదిక కన్వీనర్‌గా ఎల్లయ్య

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 1: ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వివాహ పరిచయ వేదిక నూతన కన్వీనర్‌గా నాగలాపురం చెందిన ఎల్లయ్యను ఎంపిక చేసినట్లు ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షుడు కిష్టన్న, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పత్తికొండ శ్రీనివాసులు, ఎంకే రంగస్వామి తెలిపారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కురువ వివాహ పరి చయ వేదికను 1983 సంవత్సరం నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కత్తి శంకర్, పి.ఉరుకుందు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న, కోశాధికారి కేసీ నాగన్న, నగర అధ్యక్షుడు తౌడు శ్రీనివాసులు, బీసీ తిరుపాలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పీఓ, ఏపీఓల పాత్ర కీలకం


పీఓ, ఏపీఓలకు అవగాహన కల్పిస్తున్న ఆర్ఓ భార్గవతేజ

కర్నూలు(న్యూసిటీ), మే 1: ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ. భార్గవతేజ అన్నారు. బుధవారం వెంకటరమణ కాలనీ వెంకటేశ్వరకల్యాణ మండపంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పీఓ, ఏపీఓలకు నిర్వహించిన ఈవీఎం కనెక్షన్ల శిక్షణను ఎన్నికల సాధారణ పరిశీలకుడు పీసీ జాఫర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేర కు మాత్రమే పోలింగ్ కేంద్రంలో పీఓలు విధులు నిర్వహించాలన్నారు. ఈవీఎం యంత్రాల సీల్‌ట్యాగ్స్, వీవీ ప్యాట్‌లో పేపర్‌లోడ్, అడ్రెస్ ట్యాగ్స్ మొదలైనవి సరిచూసుకోవాలని సూచించారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఈ ప్రక్రి యను ఉదయం 6.45 లోపు పూర్తి చేయాలన్నారు.

రెండో విడత ఈవీఎం ర్యాండమైజేషన్ పూర్తి: కర్నూలు అసెంబ్లీ నియోజ కవర్గానికి సంబంధించి రెండో విడత ఈవీఎం ర్యాండమైజేషన్ పూర్తయిం దని రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవతేజ తెలిపారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని పాతకౌన్సిల్ హాలులో రాజకీయ పార్టీ ప్రతిని ధు ల సమక్షంలో రెండో విడత ఈవీఎం రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు పీసీ జాఫర్ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన ఉండాలి


సూచనలిస్తున్న నారపురెడ్డి మౌర్య

కర్నూలు(కలెక్టరేట్), మే 1: పోలింగ్ రోజు నాటికి ఈవీఎంలపై పీవో, ఏపీవోలు స్పష్టమైన అవగాహన ఉండాలని పాణ్యం నియోజకవర్గ ఆర్వో, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణపై పాణ్యం నియోజకవర్గ స్థాయి పీవోలు, ఏపీవోలకు జేసీ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇచ్చామన్నారు. ఎన్నికల పోలిం గ్ రోజున పూరించవలసిన 17సీ, పీవో డైరీ, కొత్తగా వచ్చిన పీవో రిపోర్టుల మీద అవగాహన ఉండాలన్నారు. కల్లూరు తహసీల్దార్ మునివేలు, పీవోలు, ఏపీవోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కేఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్


వైసీపీ ప్రచారంలో పాల్గొన్న ఎం.రాజేష్(వృత్తంలో)

కర్నూలు(న్యూసిటీ), మే 1: కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని సంతోష్‌నగర్‌లో జరిగిన వైసీపీ ప్రచారంలో కర్నూలు నగర పాలక సంస్థకు చెందిన వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజేష్ పాల్గొన్నారు. బుధవారం వైసీపీ నాయకుడు కొత్తకోట ప్రకాష్ రెడ్డితోపాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలతో రాజేష్ కలిసి ప్రచారం చేశారు. రాజేష్‌పై ఎన్నికల ప్రవర్తనా నియామవళి నిబంధన ప్రకారం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

నేటి నుంచి తిమ్మగురుడు స్వామి ఉత్సవాలు

గూడూరు, మే 1: గూడూరులో కొలువైన తిమ్మగురుడు స్వామి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమై ఈనెల 7వ తేదీ వరకు జరగ నున్నాయి. ఈనెల 2న స్వామివారి ప్రభోత్సవం, 3న ప్రారంభ రథోత్సవం, 4న సంపూర్ణ రథోత్సవం, 5న గరుడోత్సవం, పల్లకీ సేవ, 6న పారువేట, 7న వసంతోత్సవం ఉంటాయి.

నేడు అవగాహన సదస్సు

కర్నూలు(కల్చరల్), మే 1: ఇంటర్, డిగ్రీ తర్వాత ఎలాంటి కోర్సులను ఎంపిక చేసుకోవాలన్న దానిపై కాంచీపురం చంద్రశేఖర మహా విద్యాలయం వైస్ చాన్సలర్ జి.శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కంచి కామకోటి ఘటికస్థానం చీఫ్ కోఆర్డినేటర్ యామిజాల నరసింహమూర్తి, నగర కన్వీనర్ రామరాజు ఒక సంయుక్త ప్రక టనలో తెలిపారు. నగరంలోని కండేరీ వీధిలోగల శంకర మఠంలో ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

రైతుల ఖాతాల్లోకి కిసాన్ సమ్మాన్ నిధి

కర్నూలు(అగ్రికల్చర్), మే 1: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా 17వ విడత డబ్బులను త్వరలోనే లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లోకి జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. ఉమ్మడి జిల్లాలో నాలుగున్నర లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఏడాదికి రూ.6వేలు మూడు విడతల్లో ఒక్కో విడత రూ.2వేల ప్రకారం కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. ఇప్పటి దాకా 16 విడతలు కలిపి మొత్తం రూ.32వేల డబ్బుల్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. గత రెండేళ్లుగా అతివృష్టి, అనావృష్టితో పాటు తెగుళ్ల కారణంగా రైతులు సాగు చేసిన పంటలన్నీ నేలపాలయ్యాయి. దీంతో కేంద్రం 17వ విడత విడుదల చేయాల్సిన రూ.2వేల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. సాధారణంగా ఏప్రిల్ నుంచి జూలైలో మొదటి విడత, రెండో విడత ఆగస్టు నుంచి నవంబరు లోపు, మూడో విడత డిసెంబరు నుంచి మార్చిలో అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం 17వ విడత డబ్బులు ఏప్రిల్ నుంచి జూలై మధ్య ఎప్పుడైనా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి: దస్తగిరి


ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి


గుండ్రేవుల బడెసా దర్గాలో ప్రార్థనలు చేస్తున్న బొగ్గుల దస్తగిరి

కోడుమూరు(రూరల్), మే 1: కోడుమూరు పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం పట్టణంలోని పాతబస్టాండ్, మెయిన్‌బజార్, కల్లుపెంట వీధి, చిన్నబోయగేరిలలో ఆయన ఇంటింటి ప్రచారం చేసి ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మహిళలు తాగునీటి కష్టాలను ఆయనకు ఏకరువు పెట్టారు. బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ వైసీపీ నాయకుల మాదిరి కల్లిబొల్లి మాటలు చెప్పబోనని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షుడు మల్లిఖార్జున గౌడ్, మండల కన్వీనర్ కోట్ల కవితమ్మ, మాజీ సర్పంచులు సీబీ లత, రాంబాబుగౌడ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హేమాద్రిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంతప్ప, గోపాల్ నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, ఆంద్రయ్య, వీరేష్, బడేసాబ్ గౌడ్, యల్లప్ప నాయుడు, లింగం లక్ష్మయ్యశెట్టి, రవీంద్రగౌడ్, ఇంతియాజ్, జనసేన నాయకుడు ఆకెపోగు రాంబాబు, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి

సి.బెళగల్: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం మండలంలోని గుండ్రేవుల గ్రామంలో ఎంపీటీసీ నూర్జహాన్ అధ్వర్యంలో గ్రామంలో చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గుండ్రేవులలోని బడెసా దర్గాలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గిరిజోన్, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్, ఎంపీటీసీ ఈరన్నగౌడు, బాబు, రసూల్, చాంద్‌బాషా, మాజీ సర్పంచ్ కృష్ణయ్యా, గంగన్న పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట

కర్నూలు(కల్చరల్), మే 1: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జన సేనాని పవన్ కల్యాణ్ మేనిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేయడం హర్షణీయమని జిల్లా బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు సండేల్ చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ మేనిఫెస్టో అన్ని వర్గాలకు అనుగుణంగా, ఆశాజనకంగా ఉందని, ముఖ్యంగా పేద వర్గాలకు చెందిన బ్రాహ్మణుల పురోభివృద్ధికి చోటు కల్పించడం సంతోషంగా ఉందని చెప్పారు. హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంటు బోర్డు ఏర్పాటు, ప్రైవేటు ఆలయాల అర్చకులకు కనీస వేతనాల అమలు, వార్షిక ఆదాయం రూ.50 వేలకు ఉన్న ఆలయాల్లోని అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలకు పెంపు, ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేలకు పెంపు వంటి అంశాలు పేద బ్రాహ్మణులకు ఉపయుక్తంగా నిలుస్తాయని అన్నారు. అలాగే వైదిక, ఆగమ శాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర్య ప్రతిపత్తి, తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకి మూలాధారాలైన వేయికాళ్ల మంటపం వంటి చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, దేవాలయాలకు పూర్తి రక్షణ, పురోహితులను, వంట బ్రాహ్మణులను కులవృత్తిగా గుర్తించడం వల్ల బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందని అన్నారు.

పెద్దాసుపత్రిలో కలకలం

● మగ శిశువును ఎత్తుకెళ్లిన మహిళ

● పట్టుకున్న సెక్యూరిటీ గార్డులు


కర్నూలు(హాస్పిటల్), మే 1: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పిల్లలను ఎత్తుకెళ్లే దొంగలు వచ్చారన్న వార్త కలకలం రేపింది. కల్లూరు మండలం బస్తిపాడుకు చెందిన ఓ గర్భిణి మూడో కాన్పు కోసం గత నెల 29వ తేదీన గైనిక్ విభాగంలో చేరింది. ఆమెకు వైద్యులు సిజేరియన్ ఆపరేషన్ చేయగా.. మగ శిశువుకు జన్మనిచ్చింది. బుధవారం గైనిక్ విభాగంలో గత రెండు రోజులుగా ఓ మహిళ, మరో యువతి కలిసి తిరుగుతూ పిల్లలను దొంగలించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా గౌనిక్ వార్డులో ఉన్న బస్తిపాడుకు చెందిన బాలింత దగ్గరకు ఆ మహిళ వచ్చింది. మగ శిశువు బాగా ఉన్నాడని, లిఫ్టు వద్ద ఉన్న తన భర్త బాబును చూడాలని అనుకుంటున్నాడని చెప్పింది. దీంతో బాలింత ఆమె మాటలు నమ్మి మూడు రోజుల మగశిశువును ఆ మహిళకు ఇచ్చింది. ముందుగా రచించుకున్న ప్రణాళిక ప్రకారం మరో యువతి ఆటోను సిద్ధంగా ఉంచుకుంది. ఆ మహిళ శిశువును తీసుకొని బయటకు తీసుకెళ్తుండగా.. అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు ఎం.మధు డిశ్చార్జి కార్డు అడిగారు. కార్డు ఇవ్వకపోవడతో ఆమెను తీసుకెళ్లి గైనిక్‌వార్డులో విచారించారు. శిశువును అపహరించినట్లు నిర్ధారించి ఆ మహిళను అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. విషయం తెలియడంతో గైనిక్, చిన్న పిల్లల విభాగంలో ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. మగ శిశువుకు అసలు ట్యాగ్ లేకపోవడం గైనిక్ విభాగంలో నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోంది. ట్యాగ్ ఉంటే బయటకు వెళ్లేటప్పుడు సౌండ్ వస్తుంది. కానీ శిశువుకు ట్యాగ్ లేకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.


శిశువుతో బాలింత

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ గఫూర్

● నగరంలో ఘనంగా మే డే


మాట్లాడుతున్న ఎంఏ గఫూర్

కర్నూలు(న్యూసిటీ), మే 1: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ.గఫూర్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలో సీపీఎం, సీపీఐలతో పాటు వివిధ కార్మిక సంఘాలు 138వ మే డే వేడుకలను పురస్క రించుకుని జెండాలను ఎగురవేశారు. కార్మిక కర్షక భవన్‌లో నిర్వహించిన మే డే సభలో ఎంఏ.గఫూర్ మాట్లాడుతూ బీజేపీ జాతి, మతాల మధ్య విభజన సృష్టించి తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు, బి.రామాంజనేయులు, శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ పి.నిర్మల పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

కర్నూలు(అర్బన్), మే 1: కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే.బాబురావు అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బీ.బతుకన్న ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి షేక్ జీలానీ బాషా, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారు భాస్కర్, ఉండవల్లి వెంకటన్న, ఎస్.రామస్వామి పాల్గొన్నారు.

14 మంది వలంటీర్ల రాజీనామా

సి.బెళగల్, మే 1: మండలంలోని పోలకల్లు గ్రామంలో పని చేస్తున్న 14 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఒకటో సచి వాలయంలో 8 మంది, మూడో సచి వాలయంలో ఆరుగురు త మ రాజీనామా పత్రాలను ఎంపీడీవో శకుంతలకు అంద జేశారు. రాజీ నామా పత్రాలను జిల్లా పరిషత్‌కు పంపామని ఎంపీడీవో తెలిపా రు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

మంత్రాలయం/ఆలూరు, మే 1: జిల్లాలో జరిగే ఎన్నికల విధుల్లో భాగమైన అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతలు విజయవంతంగా నెరవేర్చాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. బుధవారం టీటీడీ కల్యాణ మండపంలో ఆర్వో మురళి, అసిస్టెంట్ ఆర్వో శ్రీధర్‌మూర్తి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, పీవోలు, ఏపీవోలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. అలాగే ఆలూరు మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఎన్నికల నియమ నిబంధనలపై పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఆర్వో రామునాయక్, తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

● కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మీర్ తారిఖ్ ఆలీ

ఆలూరు, మే 1: ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మీర్ తారిఖ్ ఆలీ ఆదేశించారు. బుధవారం స్థానిక మోడల్ స్కూల్‌లో ఎన్నికల పీవో, ఏపీవోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి ప్రలోభాలకు గురి కాకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆయన వెంట ఎన్నికల రీజియన్ ఆఫీసర్ సామేల్ పాల్, ఆర్వో రాము నాయక్, తహసీల్దార్ చంద్రశేఖర్ ఉన్నారు.

అధికార పార్టీ ప్రచారంలో ఫీల్డు అసిస్టెంట్



కౌతాళం, మే 1: మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఎన్నికల ప్రచారంలో లింగాలదిన్నె గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి చురుకుగా పాల్గొంటున్నారు. స్థానికులు హెచ్చరిస్తున్న కేతరుచేయకపోవడ గమనార్హం. కోడ్ ఉల్లంఘిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

'మంచి మనిషిని చూసి ఓటెయ్యండి'

చిప్పగిరి, మే 1: మంచి మనిషి, సౌమ్యుడు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు ఓటువేసి మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. బుధవారం చిప్పగిరి మండలం దౌల్తాపురం గ్రామ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ఉద్యమకారుడిని అసెంబ్లీకి ఎన్నుకోండి

పత్తికొండ టౌన్, మే 1: ఈ ప్రాంత రైతాంగ, కార్మిక, అన్ని వర్గాల ప్రయోజనం కోసం ఉద్యమించే సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్యను అసెంబ్లీకి ఎన్నుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహేబ్, సీపీఎం మండల కార్యదర్శి రంగారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని జూటూరు, పుచ్చకాయలమాడ, గ్రామ పరిసర ప్రాంతాల్లో పట్టణంలోని కటికవీధిలో ఉపాధి కూలీలతో మాట్లాడారు.

చేనేతలంటే టీడీపీకి గుండెకాయ

● చేనేతల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం
● ఉచిత విద్యుత్, పెన్షన్, జీఎస్టీ రీయంబర్స్ మెంట్, చేనేతలషెడ్లు
● మాస్టర్స్ వీవర్స్‌తో ఆత్మీయ సమావేశం
● బీవీ సమక్షంలో భారీగా వైసీపీ కార్యకర్తల చేరిక



చేనేతల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీవీ, హాజరైన చేనేతలు

ఎమ్మిగనూరు, మే1: చేనేతల చేనేతలంటే తెలుగుదేశం పార్టీకి గుండెకాయలాంటి వారని, వారి సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మెడికల్ భవన్‌లో మాస్టర్ వీవర్స్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ ఎన్నికలకు ముందే సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకున్నానని, గుర్తించిన సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మాస్టర్ వీవర్స్ సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. చేనేతలకోసం టీడీపీ మేనిఫెస్టోలో 200యునిట్లు, 500యునిట్లు ఉచితంగా ఇవ్వటంతో పాటు 50ఏళ్లకే పెన్షన్, గృహాలు, చేనేత షెడ్లు ఏర్పాటు, ముడిసరుకు కొనుగోలుపై జీఎస్టీ రియంబర్స్‌మెంటు వంటివి వివరించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు మాస్టర్ వీవర్స్ బీవీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాస్టర్ వీవర్స్ సంఘం నాయకులు గుడికల్ నజీర్, రామలింగప్ప, మంజునాథ్, పరమేష్, వెంకటేశ్, నాగరాజు, టీడీపీచేనేత విభాగం నాయకులు చేనేత మల్లి, మిన్నప్ప, కామర్తి మహేష్, నాగరాజులు పాల్గొన్నారు.

200 కుటుంబాలు టీడీపీలో చేరిక

ఎమ్మిగనూరు మండలంలోని ఏనుగబాల, కడివెళ్ల, గోనేగండ్ల మండలంలోని గంజెళ్ల, ఎన్నెకండ్లకు చెందిన 200 కుటుంబాలు బుధవారం టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. నాయకులు నజీర్, శ్రీనివాసులు, పార్లపల్లి మల్లికార్జున పాల్గొన్నారు.



బీవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న గంజళ్ల, ఎన్నెకండ్ల నాయకులు

నాగలదిన్నెలో విస్తృత ప్రచారం



నాగలదిన్నెలో మాట్లాడుతున్న బీవీ

నందవరం: నాగలదిన్నె గ్రామంలో టీడీపీ అభ్యర్థి జయనాగేశ్వరరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి తిరిగి. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యాక్షుడు దేశాయి మాదవరావు, ముగతి ఈరన్నగౌడు, నాగరాజుగౌడు, బండెగురుస్వామి, కాశింవలీ,మండల పార్టీ కన్వీనర్ డివి రాముడు, రైస్‌మిల్ నారాయణరెడ్డి,గురురాజారావు తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గ పాలకులను సాగనంపుదాం

● ఎవరూ అధైర్యపడొద్దు.. అండగా ఉంటా
● టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి
● జంపాపురంలో 70 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక
● కోసిగి మండల గ్రామాల్లో టీడీపీకి అపూర్వ స్పందన



సజ్జలగుడ్డం ప్రచారం చేస్తున్న రాఘవేంద్రరెడ్డి

కోసిగి మే 1: నియోజకవర్గంలోని ప్రజలెవరూ ఎవరికీ భయపడవద్దని అందరికీ అండగా ఉంటానని దుర్మార్గ పాలకులను సాగనంపుదామని మంత్రాలయం టీడీపీ అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం కోసిగి మండల పరిధిలోని సజ్జలగుడ్డం, దేవరబెట్ట, జంపాపురం, కోల్‌మాన్‌పేట, ఆర్లబండ, కామన్‌దొడ్డి, కందుకూరు, కడిదొడ్డి గ్రామాల్లో ఎన్నికల ప్రచార రథంపై నుంచి రాఘవేంద్రరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈయనతో పాటు మంత్రాలయం టీడీపీ ఎన్నికల అబ్జర్వర్ వడ్డె మురళి, టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, మండల కన్వీనర్ జ్ఞానేష్ పాల్గొన్నారు. సజ్జలగుడ్డం గ్రామంలో రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా కొనసాగిన బాలనాగిరెడ్డి గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. ఓటమి భయంతో ఇప్పుడు ఎన్నికల కోడ్ ఉన్నా రోడ్లు వేస్తున్నారని విమర్శించారు. ఏ గ్రామం వెళ్లినా రోడ్లు లేవు, తాగునీరు లేదు ప్రజలు సమస్యలతో తల్లడిల్లుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ పరిస్థితులు మారతాయని దుర్మార్గ పాలకులకు ఓటుతో బుద్ధిచెబుదామని పిలుపునిచ్చారు. అలాగే దేవరబెట్ట గ్రామంలో మొత్తం 90 కుటుంబాలు ఉండగా.. అందరూ తరలివచ్చి రాఘవేంద్రరెడ్డికి ఓటు వేసి గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా సంఘీభావం తెలిపారు. అనంతరం జంపాపురం గ్రామంలో బసప్ప, అనంతసేనా రెడ్డి, బసవరాజు, చిదానంద ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల మధ్య టీడీపీ అభ్యర్థికి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ తోవి రామక్రిష్ణ, చింతలగేని నర్సారెడ్డి, అయ్యన్న, వక్రాణి వెంకటేష్, నాడిగేని తాయన్న, కోసిగయ్య, నరసింహులు, ఉలిగయ్య, వెంకటేశ్, రఘు, విశ్వనాథరెడ్డి, మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● జంపాపురంలో 70 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

జంపాపురం గ్రామంలోని వైసీపీకి చెందిన వాల్మీకి, బోయ, కురువ, మాల, దళిత, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 70 కుటుంబాలు బుధవారం మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరిలో పురుషోత్తం, శివలింగ, ఉలిగప్ప, బసప్ప, బసవరాజు తదితరులు ఉన్నారు.



జంపాపురం గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్న నాయకులు



ప్రచారంలో పన్నగ వెంకటేశ్ స్వామి, రఘునాథరెడ్డి, చంద్రిక

ఘనంగా మేడే వేడుకలు

ఆదోని (అగ్రికల్చర్), మే 1: ఆదోని పట్టణంలో కార్మిక సంఘాలు మేడే వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సీఐటీయూ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ, పట్టణ కోశాధికారి మహానంద రెడ్డి సీఐటీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని ఆరోపించారు. 8 గంటల పనిదినాన్ని రద్దు చేసి, 12 గంటల పనిదినాన్ని అమలు చేసేందుకు కేంద్రం కోరుకుంటున్నాం అని ఆరోపించారు. హమాలీ, ఆటో కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేశులు, గోపాల్, తిప్పన్న, లక్ష్మన్న, రామకృష్ణ, శ్రీనివాసులు, హరి పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 70 కుటుంబాలు టీడీపీలో చేరిక



మీనాక్షినాయుడు సమక్షంలో టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

ఆదోని, మే 1: గణేకల్లు గ్రామానికి చెందిన 70 కుటుంబాల వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన నాగులూటి మల్లయ్యతో కలిసి 70 కుటుంబాల సభ్యులందరికీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఓటు హక్కును వినియోగించుకొని వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గనేకల్ గ్రామ నాయకులు విరుపాక్షి, ఎల్లప్ప, జేసీ బంగారయ్య, కిష్టప్ప, బంగారు బాబు, తాయప్ప ఉన్నారు.

గుండ్లకొండ వద్ద తూము ఏర్పాటు చేస్తాం

● దేవనకొండ మండలంలో వీరభద్రగౌడ్ సుడిగాలి పర్యటన
● పి కోటకొండలో అడుగడుగునా నీరాజనం
● బంటుపల్లిలో 40 కుటుంబాలు టీడీపీలో చేరిక



నల్లచెలిమలలో మాట్లాడుతున్న వీరభద్రగౌడ్, పీ కోటకొండ గ్రామంలో వీరభద్ర గౌడ్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

దేవనకొండ ,మే 1: మండలంలో గుండ్లకొండ ప్రధాన కాలువ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి పి.కోటకొండ వరకు హంద్రీనీవా కాలువ ఏర్పాటు చేసి శాశ్వతంగా సాగు, తాగు నీటి కష్టాలు తీరుస్తామని టీడీపీ ఆలూరు నియోజకవర్గ అభ్యర్థీ వీరభద్రగౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని నల్లచెలిమల, తువ్వదొడ్డి, ఎంకె కొట్టాల, గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బంటుపల్లి, బేతపల్లి ,చెలెలచెలిమల, బండపల్లి, పి.కోటకొండ, దుప్పనగుర్తి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా నల్లచెలిమల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు చేసి అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ ,జనసేన ఇంచార్జీ వెంకప్ప మాట్లాడుతూ 25 ఏళ్లుగా నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరలేదని ఒక్క అవకాశం ఇస్తే నియోజక వర్గాన్ని హంద్రీనీవా ,వేదావతి ప్రాజెక్టులతో కోనసీమగా మరుస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రవేశ పెట్టే సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని వివరించారు. తాను గెలిచాక ఏడాదిన్నలోగా పనులు జరిగేలా చుస్తానని, అమలు కాని పక్షంలో స్వచ్ఛందంగా రాజీనామా చేసేందుకు వెనకాడనని స్పష్టం చేశారు. పి.కోటకొండ గ్రామంలో చీకటి పడినా ప్రజలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికేందుకు తరలివచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షురాలు బొజ్జమ్మ, బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ విజయ్ భాస్కర్‌గౌడ్, మల్లికారునగౌడ్, రామచంద్రనాయుడు, బాలకృష్ణ , పటేల్ తదితరులు పాల్గొన్నారు.

స్లూయిజ్ కోసం వినతి



వీరభద్రగౌడ్‌కు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి పి.కోటకొండ వరకు హంద్రీనీవా కాలువ ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేశఖర్, సీపీఎం నాయకులు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. మండల రైతులు కరువును ఎదుర్కొంటున్నారని, పంట కాలువల నిర్మాణం చేపట్టి సాగునీరు ఇవ్వాలని కోరారు.

టీడీపీలోకి చేరిన 40 కుటుంబాలు

బంటుపల్లి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ సమక్షంలో టీడీపీలోకి చేరాయి. పార్టీలో చేరిన వారిలో రమేష్‌గౌడ్, వీరయ్యగౌడ్, ప్రతాప్‌గౌడ్, సూరిగౌడ్, వీరాంజనేయులుగౌడ్, నాగచంద్రగౌడ్ తదితరులు ఉన్నారు.



టీడీపీలో చేరిన బంటుపల్లి గ్రామస్థులు

ప్రజాస్వామ్య పాలనను నిర్మిద్దాం

● సొంత చెల్లెల్లు ఓటు వెయ్యొద్దని చెబుతున్నారు
● టీడీపీ కర్నూలు పార్లమెంటు అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు
● వెల్దుర్తి మండలంలో విస్తృత ప్రచారం



కొసనపల్లెలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న కేఈ శ్యాంబాబు, ప్రచార రథంపై ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, హాజరైన జనం

వెల్దుర్తి, మే, 1 : ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని అంతంచేసి ప్రజాస్వామ్య పాలనను నిర్మిద్దామని టీడీపీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని శీరంగాపురం, గోవర్ధనగిరి, కొసనపల్లె గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొసనపల్లెలో జరిగిన సభలో వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన నాకు టీడీపీ పార్టీ ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చిందని, బీసీలకు అండదండ టీడీపీ పార్టీయేనని బస్తిపాటి నాగరాజు అన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ.క్రిష్ణమూర్తి హయాంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని కేఈ శ్యాంబాబు వివరించారు. టీడీపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఈ అరాచక పాలనను సాగనంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శైలజా సుబ్బరాయుడు, మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌గౌడు, మాజీ మండల అధ్యక్షుడు జయరాముడు, రామకృష్ణ ఆచారి, రామకృష్ణ, మాధవరావు, గోపాల్, రామచంద్రుడు, ఈదుల వెంకటరాముడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 250 కుటుంబాలు టీడీపీలో చేరిక

తుగ్గలి : వైసీపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సహించలేక ఆ పార్టీని వీడి దాదాపు 250 కుటుంబాలు టీడీపీలోకి పత్తికొండ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు సమక్షంలో చేరారు. బుధవారం నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుపాల్ నాయుడు రామయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాముడు గౌడు ఆధ్వర్యంలో మండల పరిధిలోని మారెళ్లలో 250 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు భూశేఖర్, రామ్మూర్తి, శీనప్ప, నాగరాజుతో పాటు తదితరులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలు వేసి కేఈ శ్యాంబాబు వారిని ఆహ్వానించారు.

మేనమామ కోసం..

మద్దికెర : టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు విజయం కోసం మేనల్లుడు కేఈ శశాంక్ మండలంలోని హంపా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా.. ఎం.అగ్రహారంలో బాబాయి విజయం కోసం కేఈ హరిబాబు కుమారుడు సైతం జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో అభ్యర్థి బంధువర్గం అంతా ప్రచారాలు చేస్తూ జోరును పెంచారు. జడ్పీటీసీలు పి.పురుషోత్తం చౌదరి జమేదార్ రాజన్న యాదవ్, జిల్లా టీడీపీ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, మదనంతపురం శ్రీనివాసులు, గడ్డం రామాంజనేయులు, ఎన్.లక్ష్మీనారాయణ, రంగయ్య ఉన్నారు.

క్రిష్ణగిరి మండల వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

క్రిష్ణగిరి: మండలంలోని బోయ బొంతిరాళ్ల, సంగాల, ఎర్రబాడు, తుగ్గలి మండలం మారెళ్ల గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. కంబాలపాడు గ్రామంలో పత్తికొండ టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి ఆలంకొండ నబి సాహెబ్, నాయకులు కటారుకొండ మర్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



కేఈ సమక్షంలో టీడీపీలో చేరిన బోయ బొంతిరాళ్ల వైసీపీ నాయకులు